| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | | | No.10288 of2021 on 17.03.2022 and criminal Appeal No. 156/2015 on the file of Hon'ble II Additional District & Sessions Court at Sangareddy, Appeal was closed on 13.04.2022 basing on the Hon'ble High Court of Telangana Quash orders in Criminal petition No.10288 of 2021 dated: 17.03.2022. Aggrieved by the same some third party without any right or interest had filed a special leave petition (Crl) Dairy No: 19907 of 2023 on the file of Hon'ble supreme Court of India and the same has been dismissed by the Hon'ble supreme Court on 31.10.2023 |
| 15 | 43-MEDCHAL | CH. MALLA REDDY | 973/2022, PS:Dundigal, Dundigal Hon'ble VIII Metropolitan Magistrate, Medchal | 342,353,201, 203,504,506, 379 r/w 34IPC Allegation in the complaint was wrongful confinement, Assult, False Information Insult, Criminal Intimidatation & theft. | -Nil- | -Nil- |
| 16 | 45-QUTUBULLAPUR | KUNA PANDU VIVEK ANAND | 1) Cr.No: 850/2020 Pet Basheerabad Police Station CC No:30/22 IX Additional Metropolitan Magistrate Medchal<br><br>2) FIR No: 328/2023 Suraram Police Station, Suraram VIII Additional Metropolitan Magistrate Aithvelly, Medchal | Sec.U/s 324, 506, 504 (r/w) 34 of IPC Dispute during elections<br><br>Sec.323, 504 of IPC Dispute during Media Debate | -Nil- | -Nil- |
| 17 | 49-LAL BAHADUR NAGAR | DEVI REDDY SUDHIR REDDY | STC No.7026 of 2022 before Judicial Magistrate No.VI, Madurai | C.R.P.C. Sec.200 I.P.C. Sec.499,500 Defamation | -Nil- | -Nil- |
| 18 | 50-MAHESHWARAM | PATLOLLA SABITHA INDRA REDDY | 1) RC 19(A)/ 2011-CBI/ HYD, CbI ACB, Hyderabad, Kendriya Sadan, Koti Hyderabad CC No: 26/2013 Principal Judge for CBI Cases Hyderabad<br>2) ECIR No. 09/HZO/2011 S.C.No.02 of 2018 Principal Special Judge for TRAIL of CBI cases-cum-Special Court under the prevention of money laundering Act-2002 at Nampally, Hyderabad.<br><br>3)RC.19(A)/2011-CBI-HYD, CBI, ACB Hyderabad, Kendriya Sadan, Koti, Hyderabad. CC.No:27/2013 Principal Judge for CBI Cases, Hyderabad<br><br>4)RC.19(A)/2011-CBI-HYD, CBI, ACB, Hyderabad, Kendriya Sadan, Koti, Hyderabad CC.No:12/2013 Principal Judge for CBI Cases, Hyderabad<br><br>5) RC.17(A)/ 2009-CBI/ HYD,CBI,ACB, Hyderabad, Kendriya Sadan, Koti, Hyderabad. CC 01/2012, Principal Judge for CBI Cases, Hyderabad | U/s 120-B r/w 420 of IPC and Sec.13(2) r/w 13(1)(d) of P.C.Act, 1988, Criminal conspiracy, cheating, Criminal misconduct by a public servant<br><br>ED-U/ 4 r/w 3 of PMLA 2002. Money laundering.<br><br>120-B ,420, 409 of IPC and Sec.13(2) r/w 13(1) (c) & (d) of P.C.Act,1988 Criminal conspiracy, Cheating Criminal misconduct by a public servant<br><br>120-B r/w 420, 420, and Sec.13(2) r/w 13(1)(c) & (d) of PC Act,1988 Criminal conspiracy, cheating criminal misconduct by a public servant<br><br>120-B r/w 409, of IPC and Sec.13(2) r/w 13(1) & (d) of PC Act-1988. Criminal Conspiracy, Criminal misconduct by a public servant | -Nil- | -Nil- |
| 19 | 51 RAJENDRA NAGAR | TOLKANTI PRAKASH GOUD | FIR No:67/2010 of Dharmabad Police Station, Nanded District, Maharastra State RCC No. 45/2023 Dharmabad Court Nanded District Maharastra | Sec.353,324,323 ,336,337,504,50 6,109 r/w 34 IPC Accused persons who are in MCR when the police persons requested them to boarding police vehicles for shifting them to Central Jail, Aurangabad all accused with common intention abused in filty language. | -Nil- | -Nil- |
| 20 | 53-CHEVELLA (SC) | KALE YADAIAH | Crime No. 46/2010-PS Two Town thirumala, Chittoor District CC.No: 2297/22 IV Addl.JMFC Chittoor | Under Section 408, 419, 420, 120(B) of Indian Penal Code. R/w 34 IPC<br><br>Allegation of Misappropriation Aarjitha Seva Tickets in Thirumala Tirupati Devasthanams, Thirupati, Chitoor District | -Nil- | -Nil- |
| 21 | 56-TANDUR | ROHITH REDDY @ ROHITH PANJUGULA | 1) CC No: 281/2022 Special Judicial Magistrate of First Class for Excise at Hyderabad<br><br>2) CC.No:83 of 2021 (previsouly CC | Section 188 of IPC Deliberate disobedience of an order that is duly promulgated by a public servant empowered by law to do.<br><br>Section 138 of Negotiable Instruction Act | -Nil- | -Nil- |



## ఐసీసీ టీమ్ కెప్టెన్‌గా రోహిత్




దుబాయ్: ఐసీసీ టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్ కెప్టెన్‌గా రోహిత్ శర్మను ఎంపిక చేశారు. సోమవారం ఐసీసీ ప్రకటించిన జట్టులో సగమంది భారత ఆటగాళ్లే ఉండడం గమనార్హం. ప్రపంచకప్‌లో భారత జట్టును రోహిత్ నడిపించిన తీరుపై సర్వత్రా ప్రశంసలు కురిశాయి. తాను ముందుండి జట్టును నడిపించడమేగాక, నిర్భీతిగా బ్యాటింగ్ చేసి శుభారంభాలు అందించడంలో రోహిత్ కీలకపాత్ర పోషించాడు. మొత్తంగా 11 మ్యాచ్‌లలో 597 పరుగులతో టోర్నీలో అత్యధిక పరుగులు సాధించిన వారిలో రోహిత్ రెండో స్థానంలో నిలిచాడు. ఇక టోర్నీలో 765 పరుగులతో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ'గా నిలిచిన విరాట్ కోహ్లీకూడా ఐసీసీ జట్టులో స్థానం సంపాదించుకున్నాడు. ఒకే ప్రపంచకప్‌లో 700కుపైగా పరుగులు చేసిన తొలి ఆటగాడిగా కోహ్లీ రికార్డు సాధించాడు. అంతేగాక వన్డేలలో సచిన్ పేరిట ఉన్న(49) అత్యధిక సెంచరీల రికార్డునుకూడా కోహ్లీ అధిగమించాడు. కప్‌ను గెలవకపోయినా టోర్నీలో అత్యుత్తమ జట్టుగా రోహిత్ సేన విమర్శకుల ప్రశంసలందుకుంది. 12మంది సభ్యుల ఐసీసీ జట్టులో ఆరుగురు భారత ఆటగాళ్లు, ఇద్దరు చొప్పున దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా ఆటగాళ్లు, న్యూజిలాండ్, శ్రీలంకనుంచి ఒక్కొక్కరు ఎంపిక అయ్యారు.

**జట్టు:** రోహిత్ శర్మ(కెప్టెన్), క్వింటన్ డికాక్, విరాట్ కోహ్లీ, డారిల్ మిచెల్, కెఎల్ రాహుల్, గ్లెన్ మాక్స్‌వెల్, రవీంద్ర జడేజా, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమి, ఆడమ్ జాంపా, దిల్షాన్ మధుశంక. 12వ ఆటగాడు–గెరాల్డ్ కోయెట్జ్.

## ఏటీపీ ఫైనల్స్ విజేత జొకోవిచ్



ట్యురిన్: టెన్నిస్ సీజన్ చివరి టోర్నీ ఏటీపీ ఫైనల్స్‌లో ప్రపంచ నంబర్‌వన్ నొవాక్ జొకోవిచ్ విజేతగా నిలిచాడు. గంట 43 నిమిషాలపాటు సాగిన ఫైనల్లో జొకోవిచ్ 6–3, 6–3 స్కోరుతో ఇటలీకి జానిక్ సిన్నర్‌ను ఓడించి రికార్డు స్థాయిలో ఏడోసారి ఇక్కడ టైటిల్ దక్కించుకున్నాడు. ఈ యేడాది మూడు గ్రాండ్‌స్లామ్ టైటిల్స్‌తోపాటు వింబుల్డన్‌లో రన్నరప్‌గా నిలిచిన జొకోవిచ్ 36 ఏళ్ల వయసులోనూ సత్తా చాటుతున్నాడు. ముఖాముఖి పోరులో సిన్నర్‌పై జొకోకిది నాలుగో విజయం. ఈ విజయతో జొకో టాప్ ర్యాంక్‌ను 400 వారాలపాటు నిలుపుకున్న తొలి ఆటగాడిగా రికార్డులకెక్కనున్నాడు. ఈ యేడాది నాలుగు గ్రాండ్‌స్లామ్ టోర్నీలతోపాటు ఏటీపీ ఫైనల్స్ టోర్నీలో టైటిల్ పోరుకు చేరుకున్న ఏకైక ఆటగాడు జొకోవిచ్. గత 15 ఏళ్లలో ఈ ఘనత రెండోసారి సాధించిన ఆటగాడుకూడా జొకోనే. 2015లోకూడా జొకో అయిదు టోర్నీలలో ఫైనల్స్‌కు చేరుకున్నాడు.

## కమిన్స్ ఆదర్శప్రాయుడు :వాట్సన్



అహ్మదాబాద్: కమిన్స్ ఆస్ట్రేలియాకు ఆరోసారి ప్రపంచకప్‌ను అందించి యువతకు ఆదర్శంగా నిలిచాడని రెండుసార్లు ప్రపంచకప్ గెలిచిన జట్టు సభ్యుడైన షేన్ వాట్సన్ కొనియాడాడు. గత యేడాది అరోన్ ఫించ్ అకస్మాత్తుగా క్రికెట్‌కు గుడ్‌బై చెప్పడంతో పాట్ కమిన్స్‌ను వన్డే కెప్టెన్‌గా ప్రకటించారు. ఆ నిర్ణయంపై అందరూ ఆశ్చర్యం వ్యక్తంచేశారు. ప్రపంచకప్‌నకు ముందు ఇండియా, దక్షిణాఫ్రికాలలో వన్డే సిరీస్‌ను కోల్పోవడంతో కమిన్స్ సారథ్యంపై అనుమానాలు తలెత్తాయి. ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా, మొక్కవోని స్థైర్యంలో కమిన్స్ ఆస్ట్రేలియాను ప్రపంచ విజేతగా నిలపడం అతని సామర్థ్యానికి ప్రతీక అని వాట్సన్ అన్నాడు.

## విరాట్ వికెట్ అత్యంత తృప్తినిచ్చింది: కమిన్స్




అహ్మదాబాద్: లక్షమంది అభిమానుల సమక్షంలో విరాట్ కోహ్లీ వికెట్ దక్కించుకోవడంలో అత్యంత సంతృప్తి కలిగిందని ఆస్ట్రేలియా కెప్టెన్, పేస్‌బౌలర్ పాట్ కమిన్స్ అన్నాడు. క్రికెట్ కెరీర్‌లో తనకు అత్యంత తృప్తిని కలిగించిన సంఘటన ఇదేనన్నాడు. ఆస్ట్రేలియాకు ఆరోసారి ప్రపంచకప్‌ను అందించిన అనంతరం కమిన్స్ విలేకరులతో మాట్లాడుతూ ఈ విజయంతో వన్డే క్రికెట్‌పట్ల ఒక్కసారి ప్రేమ పెరిగిపోయిందన్నాడు. అర్ధసెంచరీతో దూసుకుపోతున్న కోహ్లీని కమిన్స్ అవుట్‌చేసి టీమ్ ఇండియా దూకుడుకు కళ్లెం వేశాడు. తరువాత వచ్చిన ఆటగాళ్లెవరూ పరిస్థితులకు అనుగుణంగా ఆడకపోవడంతో ఇండియా సవాల్ విసరగల స్కోరు చేయలేకపోయింది. లక్షమంది టీమ్ ఇండియా అభిమానులకు ఎలా కట్టడి చేయాలో తెలుసునని ఫైనల్‌కు ముందే ప్రకటించిన కమిన్స్ ఆచరణలో చేసి చూపించాడు.

## హ్యాట్రిక్ అవార్డుపై సవిత గురి




బెంగళూరు: భారత మహిళా హాకీ జట్టు కెప్టెన్ సవిత పునియా వరుసగా మూడోసారి గోల్‌కీపర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుపై కన్నేసింది. ఈ అవార్డుకోసం ఆమె పేరును నామినేట్ చేశారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును సవిత 2021, 2022 గెలుచుకుంది. ఇపుడు వరుసగా మూడోసారి నామినేట్ అయింది. ఇటీవలి కాలంలో సవిత సారథ్యంలో భారత జట్టు పలు విజయాలను అందుకుంది. ముఖ్యంగా స్పెయిన్‌లో నిర్వహించిన ఎఫ్ఐహెచ్ మహిళా నేషన్స్ కప్‌లో విజేతగా నిలవడంతో భారత జట్టు ప్రొ లీగ్ 2023–24 సీజన్‌కు అర్హత సాధించింది. సవిత సారథ్యంలో భారత జట్టు అత్యుత్తమంగా 6 ర్యాంక్‌కు చేరుకుంది. జనవరి13–19 తేదీలలో రాంచిలో జరుగనున్న ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లో భారత జట్టును తొలి మూడు స్థానాలలో నిలిపి ఒలింపిక్స్‌కు అర్హత సాధించడం తన లక్ష్యమని సవిత తెలిపింది.

## స్వర్ణ పోరుకు శీతల్, రాకేష్

బాంకాక్ : పారా ఆసియన్ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో భారత ఆర్చర్లు శీతల్ దేవి, రాకేష్ కుమార్ ఫైనల్ ఫైట్‌కు సిద్ధమయ్యారు. కాగా సరిత దేవి మంగళవారం జరిగిన మహిళల కాంపౌండ్ విభాగంలో స్వదేశానికే చెందిన జ్యోతి బాలన్‌ను 139–135తో ఓడించి కాంస్య పతకం గెలుచుకుంది. కాంపౌండ్ ఓపెన్ విభాగంలో పారా ఆసియాడ్‌లో స్వర్ణం సాధించిన శీతల్ 143–138తో సరితాదేవిని ఓడించి స్వర్ణ పోరుకు సిద్ధమైంది. ఫైనల్లో శీతల్ సింగపూర్‌కు చెందిన నుర్ శ్యాహిదా అలీమ్‌ను ఢీకొంటుంది. శ్యాహిదా 150–138తో జ్యోతిపై గెలుపొందింది. పురుషుల కాంపౌండ్ ఓపెన్ విభాగంలో రాకేష్143–142తో జపాన్‌కు చెందిన యుయ వోను ఓడించి ఫైనల్లో ప్రవేశించాడు.

## యూఎఫ్ఓ కోసం రంగంలోకి రాఫెల్



న్యూఢిల్లీ: మణిపూర్‌లోని ఇంఫాల్ విమానాశ్రయం వద్ద ఆదివారం ఓ గుర్తు తెలియని ఎగిరే వస్తువు (అన్‌ఐడెంటిఫైడ్ ఫ్లయింగ్ ఆబ్జెక్ట్ – యూఎఫ్ఓ) కనిపించింది. ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే భారత వాయు సేన హుటాహుటిన రెండు రాఫేల్ యుద్ధ విమానాలను రంగంలోకి దించింది. హసిమర వైమానిక స్థావరం నుంచి బయల్దేరిన ఈ రెండు విమానాలు యూఎఫ్ఓను గుర్తించలేదు. వీటిలో ఓ విమానం తిరిగి స్థావరానికి చేరుకున్నది. ఆ యూఎఫ్ఓను గుర్తించడం కోసం మరోసారి ప్రయత్నించేందుకు రెండో విమానాన్ని మోహరించారు. అయితే అనుమానాస్పదమైనవేవీ దీని కంట పడలేదు. ఇంఫాల్ విమానాశ్రయం వద్ద యూఎఫ్ఓ కనిపించినట్లు వచ్చిన సమాచారం ఆధారంగా, ఎయిర్ డిఫెన్స్ రెస్పాన్స్ మెకానిజంను యాక్టివేట్ చేసినట్లు భారత వాయు సేన తూర్పు కమాండ్ ఓ ట్వీట్‌లో తెలిపింది. ఆ చిన్న వస్తువు ఆ తర్వాత కనిపించలేదని వివరించింది. యూఎఫ్ఓ కనిపించడంతో ఇంఫాల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో వైమానిక సేవలకు ఆదివారం దాదాపు 3 గంటలపాటు అంతరాయం ఏర్పడింది.

## మరో గ్రహంపై డైనోసార్లు!



న్యూఢిల్లీ, నవంబర్ 20: భూమిపై గతంలో జీవించిన డైనోసార్లు ప్రస్తుతం మరో గ్రహంలో జీవించి ఉండే అవకాశం ఉన్నట్టు తాజా అధ్యయనం చెప్తున్నది. భూమిపై నిజ జీవితంలో కనిపించిన జురాసిక్ వరల్డ్ ప్రస్తుతం మరో గ్రహం మీద ఉనికిలో ఉండొచ్చని వెల్లడించింది. మరో గ్రహంపై ఉన్న ఈ గ్రహాంతర జీవులను గుర్తించే సాంకేతిక పరిజ్ఞానం భూమిపై నివసించే మానవులకు ఉన్నదని పరిశోధకులు పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన అధ్యయనం రాయల్ అస్ట్రోనామికల్ సొసైటీ జర్నల్‌లో ప్రచురితమైంది. భూమికి దూరంగా ఉన్న ఇతర గ్రహాలపై డైనోసార్ జాతులు జీవించి ఉండే అవకాశం ఉన్నట్టు పేర్కొన్నది. డైనోసార్లు జీవించిన కాలంలో భూమిపై అత్యధికంగా 30 శాతం ఆక్సిజన్ ఉండేదని, కానీ ప్రస్తుతం భూమిపై ఆక్సిజన్ స్థాయిలు 21 శాతం మేరకే ఉన్నాయని తెలిపింది.